News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :332 | ఖమ్మం | గురువారం,జనవరి 11, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 24 గంటల కరెంట్ ఇవ్వాల్సిందే..

- ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్తు విధానాలను
- అధ్యయనం చేసి మెరుగైన పాలసీ తీసుకొస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన
- కరెంట్ కొనుగోళ్ల ఒప్పందాలన్నీ వెలికి తీయండి
- రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చి తీరాల్సిందే
- గృహావసరాలకూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు
- సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోండి
- తక్కువ ధరకు దొరికే చోటనే విద్యుత్తు కొనండి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశం



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో ఇప్పటిదాకా సరైన విద్యుత్తు పాలసీని రూపొందించకపోవడంతో పలురకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. వీటిని నివారించేందుకు సరికొత్త విద్యుత్తు పాలసీని తీసుకొస్తామని ప్రకటించారు. విద్యుత్తు రంగ నిపుణుల సలహాలు తీసుకోవడంతోపాటు వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో అన్ని రాజకీయ పక్షాలతో చర్చించి కొత్త విద్యుత్తు విధానాన్ని రూపొందిస్తామన్నారు. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో తెలుసుకొని నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బుధవా రం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్ర మార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బా బుతో కలిసి విద్యుత్తు శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా విద్యుత్తు ఉత్పత్తినిపెంచడానికి, మరిన్ని విద్యుత్తు సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న సంస్థల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతోపాటు విద్యుత్తు దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. నిరంతర విద్యుత్తు సరఫరాలో

వివరాలు 2లో..



## కేసీఆర్ ఇంట్లో ఐదు ఉద్యోగాలు పోవడంతో వారి ఆటలు సాగడం లేదు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలపై మంత్రి సమీక్ష

ఆదిలాబాద్ అక్షరక్రమంలో ముందున్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిందన్న సీతక్క

ఈ జిల్లాపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారని వెల్లడి

సీకే న్యూస్ హైదరాబాద్ :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఇంట్లో ఐదు ఉద్యోగాలు పోవడంతో వారి ఆటలు సాగడం లేదని.. దీంతో తమ ప్రభుత్వంపై వారు విమర్శలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం నాడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వర గార్డెన్స్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి పార్లమెంట్ ఎన్నికలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆదిలాబాద్ అక్షర క్రమంలో ముందు ఉన్నప్పటికీ... అభివృద్ధిలో మాత్రం చాలా వెనుకబడి ఉందన్నారు. సరస్వతీదేవి కొలువైన ప్రాంతం...

వివరాలు 2లో..



## పారిశ్రామిక రంగానికి నూతనోత్తేజం తెస్తాం

ప్రజలు కోరుకున్న మార్పు చూపిస్తాం

సీఐఐ, ఫిక్కీ, ఎఫ్టీసీసీఐ ప్రతినిధులతో పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందని ధ్వజం

సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు, పారిశ్రామిక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దీనికోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని ప్రకటించారు. ఈ పాలసీ మరింత మెరుగ్గా, పరిశ్రమకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఎఫ్టీసీసీఐ, ఫిక్కీ, సీఐఐ, ఎఫ్టీఎసఏసీ, డిక్కీ సంస్థల ప్రతినిధులతో మంత్రి బుధవారం సచివాలయంలో మాట్లాడారు. 'ప్రజలు మార్పు కోరుకున్నారు. బీఆర్ఎస్ పాలనను వ్యతిరేకించి కాంగ్రెసకు అధికారం కట్టబెట్టారు. ప్రజలు ఆశించిన విధంగా మార్పు తెచ్చి చూపిస్తాం' అని శ్రీధర్ బాబు అన్నారు. పరిశ్రమ రంగంలోనూ మార్పు వస్తుందని, మళ్లీ నూతనోత్తేజం తీసుకొస్తామని తెలిపారు. ప్లాన్ 2050 గురించి సీఎం రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. హైదరాబాద్ ఈ ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ ఇచ్చేలా అభివృద్ధి చెందిందని, అభివృద్ధి చెందిన దేశాలు హైదరాబాద్‌ను ఫార్మా పరిశ్రమ హబ్‌గా గుర్తిస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లో మిస్సైల్ తయారై ఇజ్రాయెల్‌కు ఎగుమతి

వివరాలు 2లో..

## ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్: సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ కు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. ఈ మేరకు జనవరి 10వ తేదీ బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కలిసి ఆహ్వానించారు. మంత్రితోపాటు యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల,

వివరాలు 2లో..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

13 దేశాల ప్రతినిధులకు సీఎం రేవంత్ పిలుపు

కుతుబ్ షాహీ టూంబ్స్ వద్ద ఆతిథ్యం


పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలని వినతి



సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో పెట్టుబడులు పెట్టి పారిశ్రామికంగా అభివృద్ధికి తోడ్పడాలని సీఎం రేవంత్ రెడ్డి పదమూడు దేశాలకు చెందిన ప్రతినిధుల బృందాన్ని కోరారు. వారికి సీఎం బుధవారం రాత్రి కుతుబ్ షాహీ టూంబ్ వద్ద ఆతిథ్యం ఇచ్చారు. అమెరికా,

వివరాలు 2లో..

## ఓటుకు నోటు కేసు విచారణ ఏప్రిల్‌కు వాయిదా



సీకే న్యూస్ హైదరాబాద్ : ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఓటుకు నోటు వ్యవహారంలో టీడీపీ చీఫ్ చంద్రబాబు పాత్రపై నిగ్గుతేల్చాలంటూ వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆళ్ల దాఖలు చేసిన పిటీషన్‌పై జస్టిస్ ఎం ఎం సుందరేశ్, జస్టిస్ ఎస్వీ ఎన్ బట్టి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. అయితే తమకు మరికొంత సమయం కావాలంటూ ప్రతివాది రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదుల విజ్ఞప్తి చేశారు. దీంతో కేసు విచారణను ధర్మాసనం ఏప్రిల్‌కు వాయిదా వేసింది.

## రాహుల్ గాంధీకి షాకిచ్చిన మణిపూర్ బీజేపీ ప్రభుత్వం

భారత్ జోడో న్యాయ్ యాత్రకు అనుమతి నిరాకరించిన మణిపూర్ ప్రభుత్వం

శాంతిభద్రతల అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరాకరించిన బీజేపీ ప్రభుత్వం

రాజకీయం చేయవద్దని కాంగ్రెస్ నేతల సూచన

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాకిచ్చింది. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జనవరి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న భారత్ జోడో న్యాయ్ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఈస్ట్ ఇంఫాల్ జిల్లా హప్టా కాంగ్జీబంగ్ అనే పోలో గ్రౌండ్ నుంచి ఈ యాత్రను ప్రారంభించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. కానీ శాంతిభద్రతల అంశాన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడి నుంచి యాత్రను ప్రారంభించడానికి బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

## వైసీపీలో ఉంటే నా కల నెరవేరదనిపించింది

గత డిసెంబరులో వైసీపీలో చేరిన రాయుడు

కొన్నిరోజుల కిందటే రాజీనామా

మధ్యాహ్నం పవన్ కల్యాణ్ తో భేటీ

సీకే న్యూస్ హైదరాబాద్ :రాజకీయ అనుభవం బొత్తిగా లేని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాడు. గత డిసెంబరులో వైసీపీలో చేరి, అంతలోనే ఆ పార్టీకి రాజీనామా చేసిన రాయుడు... ఇవాళ జనసేనాని పవన్ కల్యాణ్ ను కలవడం ద్వారా మరోసారి మీడియా దృష్టిని ఆకర్షించాడు. ఈ భేటీ అనంతరం రాయుడు సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు.

వివరాలు 2లో..



# వైసీపీలో ఉంటే నా కల నెరవేరదనిపించింది

- మొదటి పేజి తరువాయి
"పరిశుద్ధ హృదయంతో, కల్మషం లేని ఆలోచనలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేసేందుకు నేను రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చి నేను ఏం చేయాలనుకుంటున్నానో అవన్నీ చేయవచ్చు అన్న ఉద్దేశంతో వైసీపీలో చేరాను. వాస్తవిక పరిస్థితులు ఎలా ఉంటాయో తెలుసుకునేందుకు నేను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాను. ఎన్నో గ్రామాలు తిరిగి, ఎంతో మంది ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నాను. కొన్ని సమస్యలను వ్యక్తిగతంగా పరిష్కరించాను కూడా. ఎంతో సామాజిక సేవ చేశాను. అయితే కొన్ని కారణాల వల్ల.... వైసీపీలో కొనసాగితే నా కలను నెరవేర్చుకోలేనని అనిపించింది. ఇందులో ఎవరినీ తప్పుబట్టడంలేదు. నా భావజాలానికి, వైసీపీ సిద్ధాంతాలకు ఏమాత్రం సారూప్యత లేదన్న విషయం అర్థమైంది. ఈ నేపథ్యంలో రాజకీయాల నుంచి తప్పుకుందామని నిర్ణయించుకున్నాను. ఫలానా స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అంశం కారణంగానే నేను రాజీనామా చేశాననడం అర్థరహితం.

కానీ నా శ్రేయోభిలాషులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు "ఓసారి పవన్ అన్నను కలిసి చూడు... ఆయన భావజాలాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు... ఆ తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకో" అని చెప్పారు. ఈ క్రమంలోనే నేను పవన్ అన్నను కలిసి చాలా సమయం పాటు చర్చించాను.

జీవితం గురించి, రాజకీయాల గురించి మేం ఎన్నో మాట్లాడుకున్నాం. ఆయనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. ఈ సమావేశం నాకెంతో సంతోషం కలిగించింది... ఎందుకంటే ఆయన సిద్ధాంతాలు, ఆలోచనలు.... నా భావజాలం, ఆలోచనలు ఒకేలా అనిపించాయి. ఆయనను కలవడం ఒక ఆనందకరమైన పరిణామం.ప్రస్తుతం నేను క్రికెట్ ఒప్పందాల నేపథ్యంలో దుబాయ్ వెళుతున్నాను. ఏపీ ప్రజలకు సేవ చేసేందుకు నేను ఎల్లప్పుడూ ముందుంటాను, వారి కోసం చిత్తశుద్ధితో నిలబడతాను" అంటూ రాయుడు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేశారు.

**రాయుడికి వినాయక ప్రతిమను బహూకరించిన పవన్**

తెలుగు క్రికెటర్ అంబటి రాయుడు ఇవాళ మంగళగిరి జనసేన కార్యాలయంలో పవన్ కల్యాణ్ ను కలిసిన సంగతి తెలిసిందే. వీరిద్దరి మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ భేటీ సందర్భంగా పవన్ కల్యాణ్ వెండితో చేసిన ఓ వినాయక ప్రతిమను అంబటి రాయుడుకు బహూకరించారు.

# 24 గంటల కరెంట్ ఇవ్వాల్సిందే..

- మొదటి పేజి తరువాయి
ఎలాంటి అవాంతరాలు రాకుం డా ముందస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు.

**కరెంటు కొనుగోళ్ల లెక్కలు తేల్చండి..**

తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా డిస్కమ్‌లకు, విద్యుత్తు ఉత్పత్తి సంస్థలకు మధ్య జరిగిన ఒప్పందాలు, వాటిలోని అంశాలకు సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అధిక ధరకు కరెంట్ కొనుగోళ్ల వల్ల విద్యుత్తు సంస్థలకు కలిగిన నష్టాలను వెలికితీయాలన్నారు. ఛత్తీసగఢ్‌తోపాటు పవర్‌గ్రిడ్‌తో జరిగిన ఒప్పందాలు, స్వల్ప, మధ్యకాలిక కరెంట్ కొనుగోళ్లతో జరిగిన నష్టం, ఒక్కో యూనిట్‌ను ఎంత ధరకు కొన్నారు? అప్పట్లో మార్కెట్‌లో ఎంత ధరకు కరెంట్ అందుబాటులో ఉంది? వంటి వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. కాగా, రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి, వివిధ విద్యుత్తు కంపెనీల నుంచి కరెంటు కొనుగోళ్లు, విద్యుత్తు వినియోగం, డిస్కమ్‌ల పనితీరు, ఆర్థిక పరిస్థితిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. గృహజ్యోతి పథకం కింద గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తే ఏటా రూ.4 వేల కోట్ల దాకా భారం పడుతుందని నివేదించారు. దీంతో వివిధ రాష్ట్రాల్లో గృహ వినియోగదారులకు ఉచితంగా కరెంట్ ఇవ్వడానికి అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. అధ్యయనం అనంతరం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్తు లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే కొనుగోలు చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ , సీఎం ఓఎస్డీ అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరంపై సమీక్ష వాయిదా..**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో పాటు వివిధ ప్రాజెక్టులపై బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించ తలపెట్టిన సమీక్ష గురువారానికి వాయిదా పడింది. సమీక్ష కోసం అధికారులు సచివాలయానికి రాగా.. విద్యుత్తు రంగంపై సీఎం సుదీర్ఘ చర్చలో ఉండిపోయారు. దీంతో కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులపై సమీక్ష గురువారం ఉంటుందని అధికారులకు సీఎం కార్యాలయం సమాచారం ఇచ్చింది.

# పారిశ్రామిక రంగానికి నూతనోత్తేజం తెస్తాం

- మొదటి పేజి తరువాయి
అవుతోందంటే పారిశ్రామిక రంగం ఎంత అభివృద్ధి చెందిందో తెలుస్తుందన్నారు. పరిశ్రమలకు నూతనోత్తేజాన్ని తీసుకురాబోతున్నామని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. చైనాకు మించి మనమూ అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అర్బన్ క్లస్టర్.. రీజినల్ క్లస్టర్.. సెమీ అర్బన్ క్లస్టర్.. ఇలా మూడు పద్ధతుల్లో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించబోతున్నామన్నారు. డ్రైపోర్ట్‌పై త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నామని, నల్గొండతోపాటు కనెక్ట్ టు ఓల్డ్ ముంబై హైవే ప్రాంతాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అదానీ కంపెనీ వ్యవహారంలో కొందరు కావాలని కాంగ్రెసను లక్ష్యంగా చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల పారిశ్రామికవేత్తలకు అవకాశం రావాలన్నది కాంగ్రెస్ ఉద్దేశమని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ధ్వజమెత్తారు.

**ఏరోస్పేస్ రంగానికి స్వర్గధామంగా..**

ఏరోస్పేస్ రంగానికి తెలంగాణ స్వర్గధామమని, దేశంలోనే ఇక్కడ శక్తివంతమైన ఏరోస్పేస్ ఏకోసిస్టమ్ ఉందని శ్రీధర్‌బాబు తెలిపారు. ఏరోస్పేస్ ఉత్పత్తుల తయారీకి హైదరాబాద్ కేంద్రంగా

మారిందన్నారు. శంషాబాద్‌లోని అదానీ డిఫెన్స్, ఏరోస్పేస్ సెంటర్‌లో భారతీయ నేవీ కోసం అదానీ సంస్థ దేశీయంగా తయారు చేసిన ద్రిష్టి 10 స్టార్ లైనర్ మానవరహిత ఏరియల్ వాహనం (యూఏవీ) ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీధర్ బాబు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏరోస్పేస్, విమానయాన, అంతరిక్ష పరిశ్రమల రంగానికి రాష్ట్రం ముఖ్యమైన కేంద్రమని తెలిపారు.

క్షణ పరికరాల తయారీ కేంద్రం ఏర్పాటుకు అదానీ డిఫెన్స్, ఏరోస్పేస్ సంస్థ హైదరాబాద్‌ను ఎంచుకుని కేవలం 10 నెలల్లో యూఏవీల తయారీ కోసం మొదటి కార్బన్ ఏరోస్ట్రక్చర్స్‌ను నెలకొల్పిందని తెలిపారు. అదానీ నెలకొల్పే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని ప్రకటించారు. కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్, చీఫ్ ఆఫ్ నావెల్ స్టాఫ్ అడ్మిరల్ హరికుమార్, భారతీయ ఆర్మీ ఏవియేషన్ డీజీ లెఫ్టినెంట్ జనరల్ అజయ్‌కుమార్ సూరి, అదానీ డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రెసిడెంట్, సీఈవో ఆశిష్ రాజ్ వన్షి, అదానీ ఎయిర్‌పోర్ట్స్ ప్రమోటర్, డైరెక్టర్ జీత్ అదానీ పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజి తరువాయి
ఇరాన్, తుర్కియే, యూఏఈ, యూకే, జపాన్, థాయిలాండ్, జర్మనీ, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, ఫిన్లాండ్ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. వారికి స్వాగతం పలికిన సీఎం తెలంగాణలో తమ ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ, జవ హర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నేతల ఆశయాలను, మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ స్ఫూర్తితో సమానత్వం, పారదర్శకతతో తమ ప్రభుత్వం పని చేస్తుందని విదేశీ ప్రతినిధుల బృందానికి స్పష్టం చేశారు. ఆరు హామీలతో సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించనుందని తెలిపారు. యువత భవిష్యత్తుకు, పారిశ్రామిక అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పెట్టుబడి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయా దేశాలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతి కుమారి, జయేష్ రంజన్, హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిణి స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్: సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

- మొదటి పేజి తరువాయి
సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. మామిడి హరికృష్ణ, తదితరులు కలిశారు. జనవరి 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కైట్ ఫెస్టివల్ జరగనుంది.ఈ ఫెస్టివల్ కు మూడు రోజుల సమయమే ఉండటంతో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ఇప్పటికే వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులతో ఈ ఫెస్టివల్ పై మంత్రి జూపల్లి చర్చించారు.

## రాహుల్ గాంధీకి షాకిచ్చిన మణిపూర్ బీజేపీ ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి
నిరాకరించడంపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. తమ యాత్ర రాజకీయ ప్రయత్నం కాదని... రాహుల్ గాంధీ యాత్రను రాజకీయం చేయవద్దని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచించారు. మరోవైపు మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేఘచంద్ర ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు బుధవారం ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను కలిశారు. సీఎంతో భేటీ అనంతరం మేఘచంద్ర మాట్లాడుతూ... రాష్ట్రంలో శాంతిభద్రతలను సాకుగా చూపిస్తూ ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ ఇంట్లో ఐదు ఉద్యోగాలు పోవడంతో వారి ఆటలు సాగడం లేదు

- మొదటి పేజి తరువాయి
మహనీయులు పుట్టిన ప్రాంతం... కానీ అభివృద్ధిని విస్మరించారన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అధికారుల ప్రత్యేక సమావేశంలో సూచించారన్నారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ప్రజలలో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. మహిళల కోసం తాము ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తే... ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆటో డ్రైవర్లతో ఆందోళనలు చేయిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన రెండో రోజు నుంచే బీఆర్ఎస్ తమపై విమర్శలు చేయడం ప్రారంభించిందన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే... కేసీఆర్ కుటుంబం పదవులను అనుభవించిందన్నారు.

## పోలీసుల్లో బీఆర్ఎస్ కోవర్టులు!? సర్కారు రహస్యాలన్నీ మాజీ మంత్రులకు




హైదరాబాద్: సర్కారు ఏం చేయబోతోంది.? ఏ మంత్రి ఎటు వెళ్తున్నారు..? ఎవరిని.. ఎవరు.. ఎప్పుడు..ఎందుకు కలుస్తున్నారు.. ఈ విషయాన్నీ బీఆర్ఎస్ లీడర్లకు క్షణాల్లో తెలిసిపోతోంది. గతంలో ఉత్తర తెలంగాణలో విధులు నిర్వర్తించిన నలుగురు ఉన్నతాధికారులు ప్రతి విషయాన్నీ పూసగుచ్చినట్టు మాజీ మంత్రులకు, గులాబీ పెద్దలకు చేరవేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కీలక పోస్టుల్లో పనిచేసిన వారే ఈ కోవర్ట్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారని సమాచారం. విధులను పక్కన పెట్టి ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన రహస్యాలను బయటకు చేరవేస్తుండటం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ అండదండలతో అనేక అక్రమాలకు పాల్పడిన అధికారులు ప్రస్తుతం కోవర్టు డ్యూటీ చేస్తున్నారని ఉన్నతాధికారులకు సమాచారం అందింది. దీంతో ఆ నలుగురు పోలీస్ అధికారులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్‌లోని కొంత మంది సిబ్బందిపై హెడ్‌క్వార్టర్స్ నిఘా పెట్టింది. వారి కదలికలపై ఎప్పటిప్పుడు వివరాలు సేకరిస్తోంది.

**ఆ నలుగురు ఎవరు?**

బీఆర్ఎస్ పార్టీకి నమ్మిన బంటులుగా పేరున్న పోలీస్ అధికారులు ఇప్పటికీ ఆ పార్టీ లీడర్లతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీళ్లలో చాలా మందిని అప్రాధాన్య పోస్టులకు బదిలీ చేసింది. వీళ్లలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పనిచేసిన నలుగురు అధికారులు ఈ కోవర్ట్ ఆపరేషన్ కు తెరలేపినట్టు తెలుస్తోంది. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ లీడర్లతో రహస్యంగా సమావేశమవుతూ కీలక రహస్యాలు బయటపెడుతున్నారని పోలీసుశాఖలో చర్చ జరుగుతోంది. వీళ్లు డ్యూటీలో జాయిన్‌అయిన నాటి నుంచి విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ఈ కార్యక్రమాలకే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారని ఆ శాఖ అధికారులే చెబుతుండటం గమనార్హం.

**కుట్రలకూ పాల్పడుతున్నారా?**

ప్రధానంగా ఆరు గ్యారెంటీల స్కీమ్‌అమలుపై కుట్రలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చే విధంగా పోలీస్ సర్వీసెస్ నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని డీజీ కార్యాలయం గుర్తించింది.ఇందులో పోలీస్‌స్టేషన్ స్థాయి నుంచే బీఆర్ఎస్ అనుకూలమైన సీఐ,ఎస్ఐల వివరాలను సేకరించింది. గత ప్రభుత్వంలో వారిపై వచ్చిన ఆరోపణలు,ఇంటెలిజెన్స్‌అధికారుల రిపోర్ట్ ఆధారంగా అంతర్గత విచారణ జరుపుతున్నది.కోవర్టులుగా పనిచేస్తున్న అధికారులపై పటిష్టమైన నిఘా పెట్టింది. అనుమానిత అధికారుల ఆఫీసులకు వచ్చే విజిటర్స్ వివరాలను సేకరిస్తున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ముఖ్యనేతలపైనా ప్రత్యేక ఇంటెలిజెన్స్ టీమ్‌తో నిఘా పెట్టినట్లు తెలిసింది.

# డిటిఎఫ్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 10:ఆలేరు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలురలు) నందు డిటిఎఫ్ 2024 నూతన క్యాలెండర్ ను బుధవారం రోజున ఆవిష్కరించారు..ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా నాయకుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయుల యొక్క సమస్యలను తెలంగాణ ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని,ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా నాయకులు హరినాథ్ రెడ్డి, శేఖర్, డిటిఎఫ్ ఆలేరు అధ్యక్షులునాగరాజు,కే సునీత పాల్గొన్నారు..

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 10 :ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకున్న వారిలో ఇక్కిరి ప్రవళిక,పోతు మహాలక్ష్మికి ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్, గ్రామశాఖ అధ్యక్షులు బంద్రు జహంగీర్,ఇక్కిరి భాగ్య రవి,పోతుశ్రీను వారికి చెక్కులు ఒక లక్ష పదహారు వేలు అందచేశారు..

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల అధ్యక్షులుగా హనుమంత్ గౌడ్ ఏకగ్రీవం ఎన్నిక.....



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 10 :సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులుగా హనుమంత్ గౌడ్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులుగా నన్ను ఎన్నిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు జెక్కె వీరస్వామి గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ ,ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్ నాకు యాదగిరిగుట్ట మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.మన గౌడ సంఘం హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని వారు తెలిపారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవం ఎన్నిక...

- అధ్యక్షులు బూడిద నరేష్ గౌడ్..
- ప్రధాన కార్యదర్శి కోల ఉపేందర్ గౌడ్..



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 10: సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాజపేట మండల అధ్యక్షులుగా అధ్యక్షులు బూడిద నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కోల ఉపేందర్ గౌడ్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాజాపేట మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు జెక్కె వీరస్వామి గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్,ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్ మాకు అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.మన గౌడ సంఘం హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని వారు తెలిపారు.

# ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా నవీన్ పెట్టం

సికె న్యూస్ ప్రతినిధి :ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఈరోజు ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా కో-యించార్జ్ బండి మాధవరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ గారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టం నవీన్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కొరకు చేపడుతున్న 6 గ్యారెంటీల గురించి మండల స్థాయి గ్రామస్థాయి మరియు బూత్ స్థాయి నుండి గడపగడపకు ప్రతి ఒక్కరికీ తెలిసేలా సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని. అందుకుగాను గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి ఒక్క మండలంలోనూ కోఆర్డినేటర్స్ ను నియమించాలని జిల్లా మరియు నియోజకవర్గ కోఆర్డినేటర్స్ కు ఆదేశాలిస్తూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా సోషల్ మీడియా వేదికగా కృషిచేసిన ప్రతి ఒక్క కోఆర్డినేటర్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కొరకు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ను నియమించి, కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి



తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా తనదైన శైలిలో కృషిచేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన పెట్టం నవీన్ అన్నగారికి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ జిల్లా మరియు నియోజకవర్గ మరియు మండల కోఆర్డినేటర్స్.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్,దేవా, శ్రీనివాసరావు, వీరభద్రం, కనకం పవన్ కళ్యాణ్, దివ్య, రాంబాబు, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి.

- అశ్వాపురం పోలీసులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు సూచనల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ముందు భాగం, ట్రక్కుల వెనుక బాగాన రేడియం స్టిక్కర్లు ను అంటించారు. ఈ సందర్భంగా అశ్వాపురం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ల యజమానులు డాక్టర్లకు వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసుల





తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.


# విజ్ఞానం కలిగిన యువత అజ్ఞానుల్లా వ్యసనాలకు బానిసలు కావద్దు.

- పేకాట కోడిపందాలు నిర్వహిస్తే సహించేది లేదు.
- సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.విజ్ఞానం కలిగిన నేటి యువత అజ్ఞానుల దుర అలవాట్లకు లోనై వ్యసనాలకు బానిసలు కావద్దని సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె మోహన్ బాబు ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మోహన్ బాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో అపారమైన విజ్ఞానం కలిగిన ప్రజలు యువత ఉన్నారని కొంతమంది వ్యక్తులు వారి జీవన ఉపాధి కోసం ప్రభుత్వం నిషేధించిన గంజాయిని విక్రయిస్తున్నారని క్షణికావేశానికి లోనై మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల ఆ మత్తులో కుటుంబానికి సమాజానికి ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తారని కొంచెం కొంచెం గా మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం వలన మత్తులో ఆనందం అనిపించొచ్చు ఏమో కానీ జీవితంలో శాశ్వతంగా ఆనందాన్ని కోల్పోతారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నారన్నారు. మనకు ఉన్న మేధాశక్తి దేశానికి,రాష్ట్రానికి,సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం నష్టపోయే విధంగా ఉండకూడదు అన్నారు. మనకు ఉన్న తెలివితేటల్ని వ్యాపార రంగంలో, వ్యవసాయ రంగంలో, ఉద్యోగ, విద్య రంగంలో దృష్టి పెట్టి అభివృద్ధి సాధించి, కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కోడిపందాలు పేకాట నిర్వహణ స్థావరాలపై దాడులు చేసి గత వారం రోజుల నుంచి 30 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. పేకాట కోడిపందాలు నిర్వహించే నిర్వాహకులతో పాటు పాల్గొనే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతి పండుగకు కోడిపందాలు పేకాట నిర్వహణ ఎక్కువగా జరిగే అవకాశం ఉండడం వలన అలాంటి వ్యక్తులపై నిఘా ఉంచుతామన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన గజ్వేల్ దుబ్బాక సిద్దిపేట ఇన్ చార్జులు



సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 10 :ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ గారితో రివ్యూ లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు %ఐజజ% ప్రెసిడెంట్ తుంకుంట నరసరెడ్డి పూజల హరికృష్ణ గారు పాల్గొనడం జరిగింది..

# అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ. చేగుంట .లో కర్ణం .గణేష్ ఆధ్వర్యంలో





సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 10 :చేగుంట కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిల్వ ఉంచిన అక్షింతలను ఈరోజు 12వ వార్డులో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి అక్షింతలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే 12వ వార్డులో గల పోలీస్ క్వార్టర్స్ లోని పోలీస్ సిబ్బంది మరియు ఎస్ఐ హరీష్ ఏ. ఎస్. ఐ రవీందర్ కు అక్షింతలను పంపిణీ చేయడం జరిగింది. ఈనెల 22వ తేదీన అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అక్షింతలను ప్రతి ఒక్కరూ నెత్తిపై వేసుకొని రాముని ఆశీస్సులు తీసుకోవాలని కోరడం జరిగింది. అక్షింతల కార్యక్రమం పంపిణీ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యులు కర్ణం గణేష్ రవికుమార్ మాట్లాడుతూ గత 500 సంవత్సరాల నుంచి ఎంతమంది ఎన్నో విధాలుగా ప్రయత్నం చేసిన రామ మందిరం నిర్మాణం జరగలేదని , 2024 లో జరగడం ఇప్పుడు ఉన్న ప్రతి ఒక్కరికి పూర్వ జన్మ పుణ్యఫలం అని 22వ తేదీ సోమవారం రోజున ప్రతి ఒక్కరు కూడా అక్షింతలను పెద్దల ఆశీర్వాదంతో తీసుకోవాలని కోరారు. అలాగే అదే రోజు సాయంత్రం ప్రతి ఇంటి ముందు కూడా రంగవల్లులతో అలంకరించి ఐదు దీపాలు వెలిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ సభ్యురాలు విజయ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ బాధ్యురాలు స్వాతి,సోమా సురేష్, లలిత,వనజ,అనిత,పద్మభాయ్, సంగీత,బబితా,లక్ష్మీబాయ్,227 బూతు అధ్యక్షులు రవి,వీరలాల్,శ్రీకాంత్,హీరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందస్తుగా ప్లాన్ చేసుకోగలరు

- డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి .



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఊర్లకు వచ్చే ప్రయాణికులకు సరిపడా బస్సులు ఉన్నప్పటికీ మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున ప్రయాణికుల రద్దీ ప్రయాణికుల తమ ప్రయాణాన్ని అందరూ ఒకే రోజు కాకుండా ముందుగా ప్లాన్ చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి సూచించారు.

సంక్రాంతికి ముందు హైదరాబాద్ నుండి సొంతూర్లకు వచ్చే ప్రయాణికులు, పండుగ అనంతరం హైదరాబాదు వెళ్లడానికి ప్రయాణికులు ముందస్తుగా ఒక ప్రణాళిక ప్రకారం వెళ్లాలని సూచించారు. డిపోలో సరిపడా బస్సులు ఉన్నప్పటికీ ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా బస్సులు నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేశామని అయినప్పటికీ మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నదని ఆమె అన్నారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వారి వారి గమ్యస్థానాలకు చేర్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఇ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం






**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం అన్ని బ్రాంచీలు,డిప్లొమా,యంబిఎ విద్యార్థినీ,విద్యార్థులకు ఇ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం టాస్క్ వారి సౌజన్యం, కళాశాల టి , పి సెల్ వారి సంయుక్తా ఆద్వార్యంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ కుమారి కె.కార్తికేశ్వరి రాణి వివరిస్తూ ఇ-వేస్ట్ మేనేజ్మెంట్ అనేది ఇ-వ్యర్థాలను సేకరించడం, సురక్షితమైన పద్ధతుల ద్వారా మెటీరియల్ని పునరుద్ధరించడం మరియు రీసైకిల్ చేయడం, పర్యావరణంపై దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి తగిన సాంకేతికతలతో ఇ-వ్యర్థాలను పునరుద్ధరించడం. కాని సాంకేతికత లోపంతో ఎక్కడపడితే అక్కడ పారవేయడం వంటివి ఉంటాయి. ఇ-వేస్ట్ మేనేజ్మెంట్ అనేది ఫోన్లు, కంప్యూటర్లు ,టెలివిజన్ల వంటి పాత లేదా విస్మరించిన వస్తువులు ఎలక్ట్రానిక్ కంప్యూటర్ మానిటర్లు మరియు ప్రింటర్లు, వి సి ఆర్ లు, వీడియో స్క్రీన్లతో పోర్టబుల్ డి వీ ప్లేయర్లు, సెల్ ఫోన్లు , టెలిఫోన్లు వేస్ట్ మేనేజ్మెంట్ అనేది వ్యర్థాలను ప్రాసెస్ చేయడం, రీసైక్లింగ్ చేయడం, తిరిగి ఉపయోగించడం లేదా నియంత్రించడం ద్వారా కావచ్చు వ్యర్థపదార్థాల నిర్వహణ యొక్క ప్రధాన లక్ష్యం నిరుపయోగమైన పదార్థాల పరిమాణాన్ని తగ్గించడం.అత్యంత నీటి కాలుష్యం అంటే సాధారణంగా మానవ కార్యకలాపాల ఫలితంగా నీటి వనరులను కలుషితం చెయ్యడం. సరస్సులు, నదులు, సముద్రాలు, జలాశయాలు వాతావరణంలోని వాయువులు, వేడిని గ్రహించి,మళ్ళీ విడుదల చేస్తాయి. తద్వారా దిగువ వాతావరణం, భూ ఉపరితలం వేడెక్కుతుందని తెలియజేశారు.

ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ%ఴ%కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ డాక్టర్.చెన్నుపాటి.విజయకుమార్ ,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి , కళాశాల అన్ని బ్రాంచీల విభాగాధిపతులు,కళాశాల టాస్క్ ఇంచార్జ్ బి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ మూడవ సంవత్సరం విద్యార్థులు టాస్క్ ద్వారా ఇ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమంలో ట్రైనింగ్ పొందటంతో పాటు ఇ-వ్యర్థాల మీద మంచి అవగాహన కలిగి ఉండటంతోపాటు ప్రాసెస్ చేయడం, రీసైక్లింగ్ చేయడం, తిరిగి ఉపయోగించడం లేదా నియంత్రించడం ఎలా ఉపయోగించాలో కూడా తెలియజేయడం జరుగుతుందని ఇప్పటికే ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు పెంపుదల చేపట్టడం జరిగిందని విద్యార్థులు కావాల్సిన నైపుణ్యం ఇటువంటి అవగాహన కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కొనతం ఉమా శంకర్



**తల్లాడ, జనవరి,10 సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్:**ఖమ్మం జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా వైరా డివిజన్ కొనిజర్ల సమత సూపర్ జేమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమా శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఖమ్మం విన్ ఫీల్డ్ స్కూల్లో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు కొనతం ఉమా శంకర్ గతంలో వైరా డివిజన్ ప్రెసిడెంట్ గా జిల్లా జాయింట్ సెక్రెటరీ గా పని చేశారు. తనను ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేయడానికి తన పేరు ప్రతిపాదించిన టిఆర్ఎస్ ఏంఏ జిల్లా నాయకులు సంక్రాంతి రవికుమార్, డివిజన్ నాయకులుహుస్సేన్, ప్రవీణ్, కిరణ్, నరసింహారావు,టి కె ప్రసన్నన్ ఇతర డివిజన్ నాయకులు అలాగే ఈ ఎన్నిక నందునాకు సహకరించిన స్టేట్ కన్వీనర్ ఐవి రమణ రావు, ఫౌండర్ ప్రెసిడెంట్ కేస వీరన్న జిల్లా అధ్యక్షులు సెక్రటరీ ట్రెజరర్ కాంతారావు నాయుడు వెంకటేశ్వర్లు నాసర్ రావు ఇతర జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు

## తిరుపతిలో మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, జనవరి,10 సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టి విక్రమార్క, సత్తుపల్లి ఎమ్మెల్యేగా మట్టా రాగమయి గెలుపు పట్ల తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి ప్రధాన అనుచరుడు తుమ్మలపల్లి రమేష్ మొక్కు చెల్లించుకున్నారు. బుధవారం తిరుపతిలోని వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముగ్గురు మంత్రుల నాయకత్వంలో కీలక శాఖల్లో ఉండటం వల్ల జిల్లాకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ కు “సీఎం రేవంత్ రెడ్డి”ని ఆహ్వానించిన “మంత్రి జూపల్లి”

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** తెలంగాణ పర్యాటక శాఖ ఆద్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్ %ఴ% స్వీట్స్ ఫెస్టివల్ కు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బుధవారం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఆహ్వానించారు జనవరి 13 నుండి 15 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ఫెస్టివల్ జరుగుతోందని ఆయన ఆహ్వానిస్తూ తెలిపారు అలాగే 16 దేశాలకు చెందిన కైట్ ప్లేయర్లతో ఈ ఫెస్టివల్ జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం ఆయన సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడుతూ సుమారు 15 లక్షల మంది సందర్శకులు ఈ ఫెస్టివల్ చూడడానికి వస్తారని అంచనా వేస్తున్నామని ఆయన సీఎం రేవంత్ రెడ్డితో వివరించారు డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎం ను కలిసిన వారిలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరి కృష్ణ, తదితరులు ఉన్నారు



# కొత్తూరు లో గంజాయి కలకలం

- చాక్లెట్లు తిని మత్తులోకి జారుకోని పాఠశాల తరగతి గదిలో వింతగా ప్రవర్తిస్తున్న చిన్నారులు
- మొదట ఉచితంగా అలవాటు చేసి తరువాత 20 రూపాయలకు ఒక్కటి అముతున్న వైనం
- స్కూల్ సమీపంలో ని పాన్ డబ్బాలో విక్రయిస్తున్న చాక్లెట్లు





**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 10:( సీకే న్యూస్)**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమీపంలో ని పాన్ డబ్బాలో విక్రయిస్తున్న చాక్లెట్లు తిని పాఠశాల విద్యార్థులు మత్తులోకి జారుకోవడం వింత వింతగా ప్రవర్తిస్తున్న తీరు వెలుగులోకి వచ్చింది.స్కూల్ సమీపంలోని పాన్ డబ్బాలో లభించే చాక్లెట్లు తరచుగా తింటున్న పలువురు విద్యార్థులు తరగతి గదిలోనే మత్తులోకి జారుకునుటున్నారనీ కొద్ది రోజులుగా విద్యార్థులు వింతగా ప్రవర్తించడాన్ని గమనించిన ఉపాధ్యాయులు ప్రధాన ఉపాధ్యాయునికి తెలపగా ప్రధాన ఉపాధ్యాయుడు అంగూర్ నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారికి,స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై నిఘా పెట్టిన పోలీసులు కిరాణా షాపులలో డబ్బాలలో పూర్తి సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చార్మినార్ గోల్డ్ పేరిట పసుపు బంగారం వర్ణంతో గల సుమారు 8 కేజీల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి. మొదట వీటిని ఉచితంగా ఇచ్చిన పాన్ డబ్బా నిర్వాహకులు తర్వాత 20 రూపాయలకు ఒక్కటి చొప్పున అమ్మడం స్టార్ట్ చేశారు.పాన్ డబ్బాలపై పోలీసులు దాడి చేయగా చాక్లెట్లులభించాయి. చాక్లెట్లను విక్రయిస్తున్న ఒరిస్సా రాష్ట్రంకీ చెందిన ముగ్గురు వ్యక్తులకు పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ధీరేంద్ర బెహర, సోమనాథ్ బెహర, సూర్యమని సాహు మరొక్కరు పరారీలో ఉన్నారు.8 షాప్స్ లో అమ్మకాలు జరిపారు స్కూల్, కాలేజి విద్యార్థులే టార్గెట్ గా గంజాయి అమ్మకాలు. సైబరాబాద్ పరిధిలో నార్కోటిక్ కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయి.ఎక్కడ తయారు చేశారు గంజాయి తో పాటు ఏమేమి కలిపారు అనేది విచారణ చేస్తున్నామని 42 ప్యాకేట్స్ లో 8 కేజీల గంజాయి ఉన్నట్టు గుర్తించాము.ఈ చాక్లెట్స్ షాప్స్ లో దాచి వీటినీ ప్రతి రోజు వాడే వారికి మాత్రమే అమ్మకాలు చేస్తున్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి




**సీకే న్యూస్ :**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ మహబూబ్ అలీ గారు. ఈరోజు కూసుమంచిలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల పదవ మహాసభల నిర్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినందున ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలంటే పాఠశాలలలోని ఖాళీలను వెంటనే భర్తీ చేసి పదోన్నతులు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ముందుగా సీనియర్ కార్యకర్త కె బిక్షపతి గారు టీఎస్ యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు అనంతరం మండల మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయి ఈ మహాసభలలో ప్రభుత్వ విద్యారంగా బలోపేతానికి ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాలను చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం నరసయ్య టీఎస్ యుటిఎఫ్ కూసుమంచి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి రవి కిరణ్ పి కృష్ణారావు ఉపాధ్యాయులు ఆర్ విక్రం రెడ్డి ఏ శ్రీనివాసరావు ఎం రాణి సిహెచ్ సుభాషిని టి విజయలక్ష్మి రాధికా రాణి జుబేదా బాబురావు మొదలు వారు పాల్గొన్నారు

## అనాధలకు అండగా ఉండడం, మన సామాజిక భాధ్యత కావాలి

- సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ధరణికోట నర్సింహ





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 10 :**సమాజంలోని అనాధలకు ,అంగవైకల్యం గల వారికి మనమంతా అండగా ఉండి, మనోధైర్యాన్ని కలిగించాలని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ధరణికోట నర్సింహ లు అన్నారు. బుధవారం వంగపల్లి లోని అమ్మఒడి అనాదశ్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్ గౌడ్ 42 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను అనాదశ్రమాల్లో, వృద్ధాశ్రమంలో జరుపుకోవాలని వారు కోరారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అనాధల ఆశ్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో ఆశ్రమ నిర్వాహకులు జెల్లా శంకర్, నాయకులు జాగిల్లపురం అయిలయ్య, ఇంజ పద్మ, కాటపల్లి రజిత, బి. ఉదయ్ కుమార్, అనాదాశ్రమంలోని యువకులు, వృద్ధులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.**వలిగొండ మండలంలోని అరూరు గ్రామానికి చెందిన బుర్ర రమేష్ కుటుంబం ఇటీవలన అనారోగ్య కారణాలవల ఉండడంతో ప్రభుత్వంకు దరఖాస్తు చేయగా వెంటనే స్పందించిన ప్రభుత్వం ఎల్ఓసి రెండు లక్షల 50 వేల చెక్కును వారి కుటుంబానికి బుధవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మహేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ఆన్లైన్ ప్రక్రియను తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాగమయి







**తల్లాడ జనవరి 10 సీకే న్యూస్ రిపోర్టర్ విజయ్:** ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను బుధవారం ఎమ్మెల్యే మట్టారాగమయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తల్లాడ ఎంపీడీవో కార్యాలయంలో ఆన్లైన్ డేటా ఎంట్రీ విధానాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ విధానాన్ని జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. పక్షపాతం లేకుండా అర్హులకు పథకాలు ఇస్తామన్నారు.

## సంక్రాంతి కిడును మహిళ లు. నమ్మకండి సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్

**సీకే న్యూస్ చేగుంట మండల్ కొండి శ్రీనివాస్ జనవరి 10 :** సంక్రాంతి కీడు అంటూ కొత్తకొత్త పుకార్లు వస్తున్నాయి. వీటన్నింటిని పుకార్లుగానే పరిగణించాలని పండితులు చెబుతున్నారు. గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ మాట్లాడుతూ కొడుకు, అల్లుడు పేరుతో రకరకాల ప్రచారాలు సోషల్ మీడియాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇలాంటి ప్రచారాలకు మీడియా సంస్థలు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవద్దని కొందరంటున్నారు. ఇప్పటికే ఒక్క కొడుకున్న మహిళలు 5 రకాల గాజులు తొడుక్కోవాలని ప్రచారం జరుగుతుండగా మరోపక్క ఇంకో కొత్త ఆచారం వెలుగులోకి వచ్చింది. ఒక్క అల్లుడు వున్న వారు ఆ అల్లుడు ని ఇంటికి పిలిపించుకొని ఆవు పాలతో కాళ్ళు కడిగి తులం బంగారం చేతిలో పెట్టాలని కొందరు ప్రచారం చేస్తుండడం గమనార్హం. ఎవరికీ ఎలాంటి కీడు రాలేదని అనవసరంగా గాబరాపడి ఈ పుకార్లకు వత్తాసు పలకొద్దని విద్యావేత్తలు అంటున్నారు.




## రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 10:** ఎన్నికల మేనిఫెస్టో హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణమాఫీ ,మూడు లక్షల రుణము కౌలు రైతులతో సహా ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసాగా ఇస్తామని అన్నారని అన్నారు. భూమి లేని వారికి 12,000 వేల రూపాయలు సంవత్సరానికి రాయితీగా ప్రకటించారు అని అన్నారు.పంటల భీమా పథకంతో పాటు నకిలీ విత్తనాలు క్రిమిసంహారక మందుల వ్యాపారం చేసే వారిపై పీడీ యాక్ట్ తో పాటు ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించారని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు తోడుగా బోనసులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అసైన్డ్ భూముల పునరుద్ధరణ భూసేకరణలో పట్టా భూములతో పాటు అసైన్డ్ భూములకు కూడా సమాన ధర చెల్లిస్తామని మేనిఫెస్టోలో వాగ్దానం చేశారని అన్నారు.పాలకు లీటరుకు ఐదు రూపాయల ప్రోత్సాహకము వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు కోతులు అడవి పందులు నివారణకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. రైతు బీమా 59 సంవత్సరాల నుండి 75 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, బూరుగు కృష్ణారెడ్డి ,చీరిక అలివేలు ,నూకల భాస్కర్ రెడ్డి ,బబ్బూరి పోశెట్టి, తొడ యాదిరెడ్డి ,చిరిక సంజీవరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి ,పొట్ట శీను తదితరులు పాల్గొన్నారు.

# ధన్వంతరి గ్రామీణ వైద్యుల ముఖ్య సమావేశం

- ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- స్థానిక కౌన్సిలర్ శ్రావణి
- హాజరైననియోజకవర్గ గ్రామీణ వైద్యులు
- ప్రాథమిక వైద్యం మాత్రమే చేయండి క్రిటికల్ వరకు తీసుకురాకండి

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 10:( సి కె న్యూస్ )** షాద్ నగర్ నియోజకవర్గంలో బుధవారం రోజు ధన్వంతరి గ్రామీణ వైద్యుల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ%శ్రీ% షాద్ నగర్ ధన్వంతరి వైద్యుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. షాద్ నగర్ ఎమ్మెల్యే గా నూతనంగా ఎన్నికైనందున సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ధన్వాంతరి గ్రామీణ వైద్యుల సంఘం క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పైగా గ్రామీణ ప్రజలకు ప్రథమ చికిత్స లందిస్తూ అవిశ్రాంత వైద్యసేవలందిస్తున్న మహోన్నత వైద్యులు ఈ ధన్వంతరి గ్రామీణ వైద్యులు అని తెలిపారు. వైద్యులను మీరు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయండి క్రిటికల్ వరకు తీసుకురాకండి క్రిటికల్ గా ఉంటే వేరే హాస్పటల్ కు రిఫండ్ చేయండి అని అన్నారు.
కార్యక్రమంలో అధ్యక్షులు రఘుపతి నాయక్, ఉపాధ్యక్షుడు అంజమ్మ, వెంకట్ రెడ్డి, విష్ణు ప్రధాన కార్యదర్శి గన్నోజు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆచారి, కోశాధికారి జంగయ్య, గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ, తిరుపతయ్య, రాచయ్య, బుచ్చన్న, రంగన్న, వెంకటేష్ గౌడ్, రవి, తిరుపతి,
మహిళ ధన్వంతరి వైద్యులు పద్మజ, రమాదేవి, వీణ కుమారి, శ్రావణి, నీలిమా, పద్మ, సుజాత, సరితా, తిస్స బిను,
మండలాల అధ్యక్షులు విజయ్ కుమార్, బాలరాజు, మదర్ సాబ్, ఆనంద్ సింగ్, షకీల్, పాండు, రవీందర్, రామ్ నాయక్, జనార్ధన్,
లీగల్ అడ్వైజర్ మాతశ్రీ జానకమ్మ
సంఘ సభ్యులు మహేష్, రమేష్ బాబు, నెహ్రు, వెంకటేష్, శ్రీను, వీరేశ్ బాబు, రాము, ముకేశ్ యాదవ్, అంజయ్య, కనక చారి, హాజి, విష్ణు, రవీందర్, శ్రీశైలం, రామలింగం, విజేందర్, రవి నాయక్, మల్లేష్, నాగుల శ్రీనివాస్, కిషన్, గోపాల్, యాదయ్య, కృష్ణ, పాండు, యాదగిరి, యాదయ్య, జనార్దన్, మహేందర్, రమేష్, రాజేందర్ సింగ్, మోతిలాల్, రవి నాయక్, ఉపేందర్, కృష్ణయ్య, ధర్మపాల్ సింగ్, వాజీద్, ప్రభాకర్, ఆంజనేయులు, గణేష్, రమేష్, వెంకటేష్, నర్సింలు, మరియు అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు









## లంబాడి గుట్ట శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ( సి కె న్యూస్ )** షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలంలో గల వేముల నర్వ గ్రామంలోనీ లంబయ్య గుట్టపై వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి ప్రసిద్ధ దేవాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా గుట్ట చుట్టూ అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం జరిగింది. ఈ యొక్క జాతర కార్యక్రమానికి వందలాది మంది ప్రజలు మరియు పిల్లలు ఆటపాటలతో పెద్దలు విందు వినోదాలతో ఈ జాతరలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు








## కుంభం అనిల్ కుమార్ రెడ్డికి. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన షేక్ రసూల్.

**కో ఆప్షన్ నెంబర్ వలిగొండ.**



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన షేక్ రసూల్ కో ఆప్షన్ నెంబర్ వలిగొండ మరియు వారి కుటుంబ సభ్యులు షేక్ అజ్జు. షేక్ ఇబ్రహీం. ఈరోజు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి నివాసంలో కలుసుకొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేసి పుష్పమాల అందజేసినారు.

## నక్కల గండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు నియోజకవర్గానికి సాగు నీరు అందించాలి.




**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 10:** నక్కల గండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు నియోజకవర్గానికి సాగు నీరు అందించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా రెండో రోజు జిల్లా నాయకత్వం శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య హాజరై మాట్లాడుతూ అయోధ్యలో రాముని పేరుతో దేశవ్యాప్తంగా మతం చుట్టూ తిరిగే రాజకీయాలకు తెరలేపిందని రాబోయే లోక్ సభ ఎన్నికలకు విజయం సాధించెందుకుమత రాజకీయాలకు పునుకుందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బలహీన వర్గాలైన మైనార్టీలపై, దళితులపై,మహిళలపై దాడులు, రిజర్వేషన్లపై కుట్ర, పాఠ్యాంశాలలో స్వతంత్ర సమరయోధుల చరిత్ర పుటలను చెరిపి వేసిన చరిత్ర బిజెపి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలిచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. దేశం క్రిష్ట పరిస్థితుల్లో ఉందని ఈ సమయంలో అభ్యుదవాదులుగా కమ్యూనిస్టులుగా సమాజ మార్పు కోసం పనిచేసే హితులుగా గ్రామ గ్రామాన బిజెపి కుట్రలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. ఓట్లు సీట్ల కోసం మాత్రమే కమ్యూనిస్టులు పనిచేయరని ఓట్లు లేకున్నా సీట్లు లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల గొంతుగా నిలుస్తారని అన్నారు. ఎన్నో నిర్బంధాల చరిత్ర సిపిఎం పార్టీదని గుర్తు చేశారు పటిష్టమైన కార్యకర్తను నాయకుని తయారు చేసుకునేందుకే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని సమాజంలో జరిగే అంశాలపై స్పష్టత కోసం శిక్షణ తరగతులు ఉపయోగించుకోవాలని అన్నారు. దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని భవిష్యత్తు కమ్యూనిస్టుల దేనని సమాజ స్థాపనకు కట్టుబడిందని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 6 గ్యారంటీల స్కీమును తక్షణమే అమలు చేయాలని అన్నారు.ఈ శిక్షణా తరగతుల కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు కొండమడుగు నరసింహ, మాటూరి బాలరాజు, బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం, మంగ నరసింహులు, దోనూరు నర్సిరెడ్డి, మేక అశోక్ రెడ్డి, దాసరి పండు, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మున్సిపల్ మండల కార్యదర్శిలు బండారు నరసింహ, గంగాదేవి సైదులు నాయకులు దండ అరుణ్ కుమార్, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, సర్పంచ్ బూరుగు చంద్రకళ,ఎంపీటీసీ %జం% వెంకటేశం మండల నాయకులు తడక మోహన్, రాగిరి కిష్టయ్య, ఉష్కగుల రమేష్, పల్లె మధు కృష్ణ, కొండే శ్రీశైలం, ఉష్కగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తులపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



**సీకే న్యూస్ :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70, పేసా చట్టాలు,ఆదివాసులకు ప్రత్యేక హక్కులూ భారత రాజ్యాంగం కల్పించినప్పటికీ వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు నూగూరు(జీ)సర్వేనెంబర్ 23, 69/1,76లలో గిరిజనేతరులు యదేచ్ఛగా బహుళ అంతస్తులు, పుట్టగొడుగుల వలె పుట్టుకొస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లు కడుతున్న ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో క్రయా విక్రయాలు చేస్తూ ఏజెన్సీ ప్రాంత 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని బహుళ అంతస్తులపై ఎల్.టి.ఆర్ కేసుల నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్శ కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి కంతి నేత్రనంద్ కుమార్, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ కంపెనీ వారిచే విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలు, మందులు అందజేత**

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జనవరి 10:** చౌటుప్పల్ మండల కేంద్రంలోని ధర్మోజి గూడెం, ఎల్లంబావి గ్రామాలలోని మండల పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ కంపెనీ వారిచే డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆయా పాఠశాలల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ధర్మోజి గూడెం సర్పంచ్ లావణ్య, ఎల్లం బావి గ్రామ సర్పంచ్ కొండల్ వారి వారి గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని బుధవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివిస్ కంపెనీ వారు అందించిన స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలు, మందులను విద్యార్థులకు వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివిస్ కంపెనీ వారు విద్యార్థులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మోజిగూడ ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి, మల్లేశం, ప్రధానోపాధ్యాయులు ఏ విజయ్ కుమార్, విజయమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, దివిస్ కంపెనీ సి ఎస్ ఆర్ ఇన్చార్జి వల్లూరి వెంకటరాజు ,ఎస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణి స్కూల్లో కైట్ మేకింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 10,**
భద్రాచల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందుగల త్రివేణి కిడ్స్ క్యాంపస్ నందు కళాశాల ప్రిన్సి పాల్ జంగాల మంజుల ఆధ్వర్యంలో రాబోయే సంక్రాంతి పండుగ పురస్కరించుకొని కిడ్స్ క్యాంపస్ నందు చిన్న పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు ల సమక్షంలో పతంగులు తయారీ, రేపు జరుపు కోబోయే మకర సంక్రాంతి పండుగ రోజున పిల్లలు ఈ యొక్క పతంగులను ఏ విధంగా ఎగరవేయాలి అనే అంశంపై బుధవారం త్రివేణి స్కూల్ కిడ్స్ క్యాంపస్ నందు రంగురంగుల పతంగులు తయారు చేయించి వారి యొక్క పిల్లలకు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అందరికీ పంచి వాటి యొక్క విశిష్టతను సంక్రాంతి పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవాలని పిల్లలకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి తెలియజేశారు, ఈయొక్క కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కాను మిల్లి విమలాదేవి, ఏవో బాబురావు సార్, అకడమిక్ ఇంచార్జ్ సందీప్, క్యాంపస్ ఇంచార్జ్ నరేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలి....

- మాల మహానాడు దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 10,**
స్థానిక అంబేద్కర్ సెంటర్లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ తో మాల మహానాడు, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టరు . ఈ రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పోల్ రాజ్ మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో నిరుపేద కుటుంబాలు అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో ఉంటూ జీవనానికి కూడా సాగిస్తున్నారని, గత ప్రభుత్వం నిరుపేదలకు తమ సొంత ఇంటి కల నెరవేరలేదని ఈ ప్రభుత్వం లో అయినా తమ సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వారికి సొంత ఇంటి స్థలం డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మరియు దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్, సంఘీభావం తెలిపిన దీక్ష విరమించిన వారు మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా నాయకులు కుమారి, కృష్ణవేణి నాగమణి నిరుపేద కుటుంబాల చెందిన బాధితులు సుత్తి సుధారాణి బర్ల భవాని దాసరి నాగమణి కోసం సుజాత సంద మేరీ నల్లారపు జయమ్మ వెన్నె రేవతి కొత్త అరుణ కొంగ లావణ్య గద్దే శేషమ్మ శ్రీరాముల రమాదేవి జెట్టి కుమారి ఎస్.కె ముజంబి ఎస్.కె హాలియా సంద్ర రవణమ్మ ఎస్.కె బేగం, రమణ బర్ల రామకృష్ణ దాసరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైట్ రెడీ అంటున్న యారీ

- హైదరాబాద్ వాసులకు సరికొత్త స్వదేశీ రైడ్ బుకింగ్ యాప్ యారీ
- ఈ యొక్క యాప్ ముందుగా ఆటో హెయిలింగ్ సేవలను అందిస్తుంది
- ప్రస్తుతం ఈ యాప్ ద్వారా 20,000 మంది ఆటో టాక్స్ డ్రైవరు ఉన్నారు

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం (సీకే న్యూస్)** హైదరాబాద్ వాసులకు సరికొత్త స్వదేశీ రైడ్ బుకింగ్ యాప్ యారీ ఈ యొక్క యాప్ ముందుగా ఆటో హెయిలింగ్ సేవలను అందిస్తుంది కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్ డిసి) ప్రోటోకాల్స్ పై నిర్మించిన ఈ యాప్ లో ప్రస్తుతం హైదరాబాదులోని 20,000 మంది ఆటో టాక్స్ డ్రైవర్ ఉన్నారు. ఇతర నగరాల్లో కూడా ఈ యాప్ ను తీసుకురావడానికి యారీ కృషి చేస్తుంది.
డ్రైవర్ రా కోసమే డ్రైవర్లతో ఏర్పాటయింది ఈ యారీ. యారి వినియోధరులు సర్వీస్ ప్రొవైడర్ల ( ఆటో మరియు టాక్సీ డ్రైవర్లు) మధ్య లావాదేవీలను 0% కమిషన్ తో సులభతరం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సాస్ ఫీజును మాత్రమే వసూలు చేస్తుంది ఇది సంప్రదాయ రైట్-హెయిలింగ్ అగ్రి గేటర్ల కంటే పది రెట్లు తక్కువ తమ సంస్థ డ్రైవర్లకు వారి కుటుంబాలకు భీమా. న్యాయమైన సహాయం కూడా అందిస్తుందాని నిర్వాహకులు చెబుతున్నారు మరి ముఖ్యంగా డ్రైవర్లు తమకు అనుకూలమైన సమయంలోనే పనిచేయవచ్చు ఇక ప్రయాణికులు కూడా ఈ యాప్ ను ఉచితంగానే ప్లే స్టోర్ యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం





- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా ధ్యాన కేంద్రంలో మహర్షి వేదిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ 10 వేల మందితో బుధవారం నిర్వహించిన వన్స్ ఇన్ ఎ లైఫ్ టైం ఈవెంట్ కు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ధ్యాన అభ్యాసీలతో కలిసి మంత్రి జూపల్లి సామూహిక ధ్యానం చేశారు అనంతరం మంత్రి జూపల్లి గారు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆధ్యాత్మిక ప్రపంచంలో దాదాజీ సేవలు ఎంతో గొప్పవని ఆయన అన్నారు కన్హా శాంతివనంలోని పచ్చని చెట్లు, ప్రశాంత వాతావరణం ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని, ఇదొక పవిత్ర స్థలం అనే భావన కలిగిందని చెప్పారు. 150 కి .పైగా దేశాల్లో రామచంద్ర మిషన్ సేవలందిస్తుండటం, ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక పురోగతి, ఆరోగ్య పరిరక్షణకు పాటుపడుతుండటం గొప్ప విషయమన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం మన రాష్ట్రంలో ఉండటం మనకు గర్వ కారణమని ఆయన తెలిపారు దేశ, విదేశాల నుంచి వచ్చే అభ్యాసకులతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు కన్హా సెంటర్ ఎంతో ఉపయోగపడుతందన్నారు నేటి ఉరుకులు పరుగుల జీవితంగా మనుషులు ప్రశాంతత కోల్పోయి ఒత్తిడికి గురవుతున్నారు అంటూ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకుని ప్రతి రోజు ధ్యానం, యోగా చేయాలని మంత్రి సూచించారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, డా. టోనీ నాడర్ (మహారాజా అధిరాజ్ రాజారామ్) న్యూరో సైంటిస్ట్ , హెడ్ గ్లోబల్ కంట్రీ ఆఫ్ వరల్డ్ పీస్, దాజీ శ్రీ రామచంద్ర మిషన్ అధిపతి, డాక్టర్ జోస్ లూయిస్ అల్వారెజ్ (రాజా లూయిస్), ప్రాజెక్ట్ డైరెక్టర్, హెడ్ గ్లోబల్ కంట్రీ ఆఫ్ వరల్డ్ పీస్, శేఖర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి ఈ నెల ఫిబ్రవరి 6 వ తేదీ చివరి తేదీ....





జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్ ) జనవరి 10**
వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు కొరకు ఫిబ్రవరి 6 వ తేదీ చివరి తేదీ అని, ఓటు నమోదు కోసం ఎపిక్ కార్డు తప్పనిసరి అని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు.బుధవారం నాడు కలెక్టరేటు మీటింగ్ హాలులో రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీలుదార్లు, డిప్యూటీ తహశీలుదారులకు పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ..... వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 6 వ తేదీ ఓటరు నమోదుకు ఫారం 18 దాఖలు చేయడానికి చివరి తేదీ అని, ఎన్నికల నిర్వహణ పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. వచ్చే ఫిబ్రవరి 24 తేదీ నాడు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, అందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వ తేదీ వరకు చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం, వచ్చే ఏప్రిల్ 4 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. చేర్పులు, తొలగింపుల కొరకు తహశీలుదార్ల కార్యాలయాలలో దరఖాస్తులు ఇవ్వవచ్చునని, లేదా ఎన్నికల కమీషన్ వెబ్ సైట్ http://ceotserms2.telangana.gov.in/mlc/form18.aspx లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటు నమోదు కోసం తేది 01-11-2023 నాటికి మూడు సంవత్సరాలు ముందుగా డిగ్రీ పూర్తి అయి ఉండాలని, ఓటు నమోదు కోసం ఎపిక్ కార్డు తప్పనిసరి అని,ఎపిక్ కార్డు ఉంటేనే ఓటు నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఎపిక్ కార్డు ఏ నియోజకవర్గానికి సంబంధించి ఉంటే అదే నియోజక వర్గంలో ఓటు నమోదు చేసుకోవాలని, ఎపిక్ కార్డు వెంట ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ జీరాక్సు జత చేయాలని తెలిపారు. డిగ్రీ సర్టిఫికెట్ సంబంధించి ఎన్నికల సంఘం యూనివర్సిటీల లిస్ట్ పంపుతుందని,దాని ప్రకారం పరిశీలించాలని తెలిపారు. ఉద్యోగస్తులు అయితే వారి శాఖాధిపతి సేవా పుస్తకం ప్రకారం డిగ్రీ సర్టిఫికెట్ వివరాలను ధృవీకరించి పంపవచ్చునని తెలిపారు. ఓటు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను బూత్ లెవల్ సూపర్వైజరు, డిజిగ్నేటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ప్రతి ఓటు నమోదు దరఖాస్తుకు ఒక ఫైల్ రూపొందించాలని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు.

# వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త...ఎస్ఐ రాజకుమార్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10:**బూర్గంపహాడ్ ట్రాఫిక్ చలాన్స్ చెల్లింపునకు గడువును పొడిగించిందని ఈ అవకాశాన్ని పెండింగ్ చలానాలు ఉన్న వాహనదారులు ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చిన ఎస్ఐ రాజకుమార్...
ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 31వ తేదీ వరకు డిస్కౌంట్ చలాన్ కట్టేందుకు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం... వాస్తవానికి పెండింగ్ చలాన్లను క్లియర్ చేసేందుకు డిసెంబర్ 26వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది ప్రభుత్వం. నేటితో ఆ గడువు ముగియగా.
బుధవారం వరకు రూ. 107 కోట్ల చలాన్లు వసూళు అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా చాలా మంది ప్రజలు తమ వాహనాలకు సంబంధించి పెండింగ్ చలాన్స్ చెల్లించాల్సి ఉంది. లాస్ట్ డేట్ కావడంతో అందరూ ఒకేసారి ఈ-చలాన్ వెబ్ సైట్‌ను ఓపెన్ చేశారు. దాంతో సైట్ స్లో అయ్యింది. దీంతో పెండింగ్ చలాన్స్ చెల్లించేందుకు గడువు పొడిగించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం పెండింగ్ చలాన్ చెల్లింపునకు గడువును జనవరి 31వరకు పొడిగించింది అని తెలిపారు...

# త్రివేణిలో సంక్రాంతి సంబరాలు



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పట్టణంలోని గుడిపాడు రోడ్ లో గల త్రివేణి పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం ముగ్గుల పోటీలు, పతంగులు తయారీ పోటీలు నిర్వహించారు. దీంతో పాఠశాల ఆవరణ అంత పండగ వాతావరణం సంతరించుకుంది. కల్చరల్ డ్రెస్ కాంపిటీషన్లో భాగంగా విద్యార్థులు హరిదాసుల వేశదారణలో అలరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్టిస్టు, హంస అవార్డు గ్రహీత గొడ్డేటి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయి పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ మురళీకృష్ణ లు సక్రాంతి విశిష్టత ను, ముగ్గులు యొక్క ప్రాముఖ్యతను, వాటి చక్కదనాన్ని వివరిస్తూ పోటీల్లో పాల్గొన్న వారికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ మిరియాల వేణుగోపాల్ మాట్లాడుతూ పండుగలకు మన జీవితంలో ప్రత్యేక స్థానం ఉన్నదని ముఖ్యంగా తెలుగు వారికి సంక్రాంతి పండుగ ముఖ్యమైనదని అందరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా గెలుపొందిన వారికి షీల్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ పద్మ, క్యాంపస్ ఇన్చార్జి వంశీ , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాటి మనిషికి సాయం ఎంతో "పుణ్యం"



**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**
కొల్లి మహ నంద్ రెడ్డి
పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామానికి చెందిన శాలి పాషా టైలర్ గత వారం రోజుల నుంచి అనారోగ్య బారిన పడి బాధపడుతున్నాడు అదే గ్రామానికి చెందిన కొల్లి మహనంద్ రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కి వెళ్లి ఆయనను పరామర్శించి అతనికి మనో ధైర్యం కల్పించి 4000 ల రూపాయలు ఆర్థిక సహాయం గా అందించాడు అలాగే గ్రామానికి చెందిన వారు కూడా ప్రతి ఒక్కరూ అతనికి ఆర్థికంగా సహాయం చేయండి అనీ ఈ సందర్భంగా మహనంద్ రెడ్డి గ్రామ ప్రజలను కోరడం జరిగింది

# ప్రజలు మార్పు కోరుకున్నారు...
# మార్పు తెచ్చి చూపిస్తాం







**పరిశ్రమల రంగంలోనూ మార్పులు వస్తాయి**
**త్వరలో ఫ్రెండ్లీ ఇండస్ట్రీ పాలసీ తెస్తాం**
**పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజాన్ని తీసుకొస్తాం**
**అందరి సలహాలు స్వీకరిస్తాము.... ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు అందిస్తాం**
**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసింది**
**పారిశ్రామికవేత్తలతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖాముఖి సమావేశం**

**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్) జనవరి 10:**హైదరాబాద్ : ప్రజలు మార్పు కోరుకున్నారని, ఆ మేరకు మార్పు తీసుకొచ్చి చూపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీని తీసుకొస్తామని వెల్లడించారు. అందరి సలహాలు సూచనలు స్వీకరిస్తామని ప్రకటించారు.

బుధవారం నాడు కే ఎల్ ఎన్ ప్రసాద్ ఆడిటోరియం లో ఎఫ్టీసీసీఐ, ఫిక్కి, సీఏఏ, ఎఫ్టీఎస్ఏసీ, డిక్కి సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖ వ్యక్తులతో శ్రీధర్ బాబు ముఖాముఖిగా మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలు మార్పు కోరారని, మార్పు తీసుకొచ్చి చూపిస్తామని, పరిశ్రమ రంగంలోనూ మార్పు వస్తుందని తెలిపారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక విధానపరమైన మార్పులు తీసుకొచ్చాయని, కాంగ్రెస్ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పడడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచిందని వివరించారు. బీహెచ్ఈఎల్, డీఆర్డీఎల్, డీఎల్ఆర్ఐ, మిథాని వంటి సంస్థలను స్థాపించి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు.

తాము 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నామని, ఆ మేరకు హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయినప్పటికీ పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తూ మరిన్ని లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తామని, అందుకు పారిశ్రామిక వర్గాలు చొరువ తీసుకోవాలని కోరారు.

యువ పారిశ్రామికవేత్తలని తయారు చేసే దిశగా ముందుకెళ్తామని, ప్లాన్ 2050 గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రానికి, యువతకు మేలు చేయబోయే ప్రయత్నాలు అన్నీ చేస్తామని, మనసు ఉంటే మార్గం ఉంటుందని, 100 శాతం అన్ని అమలు చేసి చూపిస్తామన్నారు. ఆరు గ్యారంటీ లు సైతం అమలు చేసి చూపిస్తామని తేల్చిచెప్పారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా చేసిందని విమర్శించారు. తమకు రాజకీయం చేయడం అలవాటు లేదని, రాష్ట్రాన్ని ఎలా బాగు చెయ్యాలన్న ఆలోచన, తపనతో ప్రతి క్షణం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. 1991 లో ఈ దేశం అప్పటి ప్రధాని పీవీ నరసింహా రావు నేతృత్వంలో కీలక మలుపు తిరిగిందని, పీవీ ప్రధానిగా, మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా వాళ్లు దేశాన్ని ముందుకు తీసుకువచ్చారని కొనియాడారు.

పారిశ్రామికంగా హైదరాబాద్ ఈ ప్రపంచానికి కోవిడ్ వాక్సిన్ ఇచ్చేలా అభివృద్ధి చెందిందని, బయటి దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు సైతం హైదరాబాద్ ను ఫార్మా ఇండస్ట్రీ హబ్ గా గుర్తిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లో మిస్సైల్ తయారై .. ఇజ్రాయిల్ కి ఎగుమతి అవుతోందంటే పారిశ్రామిక రంగం ఎంత అభివృద్ధి చెందింది తెలిసిపోతుందని అభిప్రాయపడ్డారు.

అదాని కంపెనీ వ్యవహారంలో కొంతమంది కావాలని కాంగ్రెస్ ని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల పారిశ్రామిక వేత్తలకు అవకాశం రావాలన్నది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని, తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆదానీని వ్యతిరేకించారు కానీ అభివృద్ధిని కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అదానీ పెట్టుబడులు ఉన్నాయని, వాళ్ళతో పాటు అనేక కంపెనీలు ఉన్నాయని, రాష్ట్ర అభివృద్ధిపైనే తమ ఆలోచన ఉంటుంది కానీ వేరే కాదని అన్నారు.

కరోనా వల్ల ఎంఎస్ఎంఈ పరిశ్రమలు చాలా ఇబ్బందిపడ్డాయని, కానీ అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించలేకపోయాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు మంచి తోడ్పాటు అందించేలా ముందుకు వెళ్తుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక కారిడార్ విషయంలోనూ సలహలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. చైనాకు మించి మనం కూడా అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకోవచ్చిన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజాన్ని తీసుకురాబోతున్నా మని ప్రకటించారు. అర్బన్ క్లస్టర్ .. రీజనల్ క్లస్టర్ .. సెమీ అర్బన్ క్లస్టర్ .. ఇలా మూడు పద్ధతుల్లో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించబోతున్నామని వివరించారు. డ్రైపోర్ట్ విషయంలో కూడా త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నల్గొండతో పాటు కనెక్ట్ టూ ఓల్డ్ ముంబై హైవే ప్రాంతాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**పట్టణంలోని పలు ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహం మరియు ప్రభుత్వ గిరిజన బాలుర గృహం మరియు బిసి బాలుర హాస్టల్ లో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కుమార్తెలు విపచి-విరజీ గార్ల జన్మదిన వేడుకల సందర్భంగా పేద విద్యార్థులకు దుప్పట్లలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేయడం జరిగింది.
అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసినారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకొని మీ తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలి,మీకు ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తిగిసుకురాగలరు అది వైద్యం,చదువు ఏ సమస్య సమస్యలు ఉన్నా తెలిజేయండి అని విద్యార్థులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ జనవరి 10 సీకే న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలానికి చెందిన అరూర్ గ్రామ వాస్తవ్యులు బుర్ర రమేష్ అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రి బిల్లుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా (సీఎం ఆర్ ఎఫ్- ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 2,50,000/- చెక్కుని వలిగొండ మండలం అరూర్ గ్రామానికి చెందిన బుర్ర రమేష్ గారి కుటుంబానికి అందజేసిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాక్షుడు వాకిటి అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, యువజన కాంగ్రెస్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, యువజన మండల నాయకులు బుర్ర మహేష్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకర్ లు పాల్గొన్నారు

# రామన్నగూడెం ఆదర్శ గ్రామంలో అభివృద్ధి ఏది..?

- ఇసుక పైసల లెక్కెంత..?
- వాటి అభివృద్ధి ఎంత..?
- తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ జర్నలిస్ట్ సాయి



**సీకే న్యూస్ :**రామన్నగూడెం గ్రామం పేరుకే ఆదర్శ గ్రామం కానీ అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉంది. గత ఐదు సంవత్సరాలుగా పాలించిన నాయకులు ఆదర్శ గ్రామ అని ప్రజలను మభ్యపెడుతూ ఎలాంటి అభివృద్ధి చేయలేదు. అక్రమ ఇసుక రవాణా దారిదోపిడితో పైసలు వెనకేసుకుంటూ గ్రామానికి మాత్రం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు. గతంలో మాజీ సర్పంచ్ ఉన్నప్పుడు గ్రామానికి 25 లక్షల విలువగల ఒక గుడిని, అంబేద్కర్ యూత్ కు అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో స్థాపించారు. ఇప్పుడున్న స్థానిక సర్పంచ్ గ్రామంలో ఆకీరు వాగు నుంచి రామన్నగూడెం గ్రామం నుండి పోయే ఇసుక ట్రాక్టర్లకు ట్రిప్పుకు మూడు నాలుగు వందల చొప్పున వసూలు చేసి గ్రామానికి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని గ్రామ ప్రజలలో చర్చ కొనసాగుతుంది. గృహలక్ష్మి, బీసీ బందులో సైతం సగం సగం పంచుతూ తన అనుచరులకే దక్కాయని "పేదవారికి దక్కని పథకాలని" వార్త రాసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టాలని ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ జర్నలిస్ట్ సాయి మాట్లాడుతూ గ్రామానికి ఈ ఐదు సంవత్సరాలలో ఏం అభివృద్ధి చేశారో, ఇసుక పైసల లెక్క లతో సహా గ్రామ ప్రజలలో చర్చ పెట్టి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి



**సీకే న్యూస్ :**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు
మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్యర్యంలో
ఈరోజు జనగామ జిల్లా కొడకండ్ల మండలం. గిర్ని
తండా.మైదంచేరువుతండ.
గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో మరియు అదేవిధంగా నల్లగొండ.ఖమ్మం. వరంగల్. ఎమ్మెల్సీ ఎన్నికల కొరకై పట్టబద్రులందరు. ఓటు హక్కుకోసం అప్లై చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం ప్రతి ఒక్క యువత.యువకులు. ఓటు హక్కును వినియోగించుకోవాలని.అలాగే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినహామీలన్నీ నెరవేస్తున్న క్రమంలో.ప్రతి ఒక్కరూ.రేపు జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేసి.గేలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి.కార్యాకర్తలపైఉన్నదన్నారు
ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హేమనీనాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు సుధీర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఇంటి ఇంటికి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ




**సీకే న్యూస్ :**జనగాం జిల్లాకొడకండ్ల మండలం లోని ఏడునూతుల గ్రామంలో అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరం ప్రతిష్ట ఉత్సవాలు ఈ నెల 22న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు ఏడునూతుల గ్రామంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి శ్రీరాముడి చిత్ర పటాంతో ఊరేగింపు గా వెళ్లి భక్తులు శ్రీరామ నామ సంకీర్తనలతో, అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాము.లక్ష్మినారాయణ, కుదురుపాక యాదయ్య,రాయవరపు కన్నయ్య,పొడిశెట్టి రమేష్,ఎలికట్టె వెంకన్న, బొల్ల మురళి,బొల్ల రాఘవులు ,ఎలికట్టె సోమన్న , ఎలికట్టె సతీష్, ఎలికట్టె రమేష్,బయ్యాలు,దుదిగాని కొమురయ్య,దుదిగాని కుమారా,కుదురుపాక వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు,



## నుష్రత్ భరుచ్చా లుక్స్ రివెటింగ్

# సూర్య కోసం వెయిటింగ్ తప్పదా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం శివ డైరెక్షన్ లో కంగువ సినిమా చేస్తున్నాడు. స్టూడియో గ్రీన్, యువి క్రియేషన్స్ కలిసి ఈ సినిమాను భారీ బడ్జెట్ లో నిర్మిస్తున్నారు. పీరియాడికల్ మూవీగా వస్తున్న ఈ సినిమా తో పాన్ ఇండియా లెవెల్ లో తన స్టామినా చూపించాలని చూస్తున్నారు సూర్య. కంగువ తర్వాత సూర్య సినిమాల లిస్ట్ చాలా పెద్దగానే ఉందని తెలుస్తుంది. ముఖ్యంగా సూర్య తెలుగు స్ట్రైట్ సినిమా కోసం చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అప్పట్లో సూర్య త్రివిక్రం కాంబినేషన్ లో సినిమా వస్తుందని వార్తలు వచ్చాయి. కానీ అవేవి జరగలేదు. సూర్యతో బోయపాటి శ్రీను సినిమా ఉంటుందని కొంత హడావుడి జరిగింది. ఓ ఈవెంట్ లో బోయపాటితో తాను సినిమాకు సిద్ధమని సూర్య కూడా చెప్పాడు. కానీ బోయపాటి ట్రాక్ రికార్డ్ చూసిన సూర్య ఫ్యాన్స్ మాత్రం అతనితో సినిమా చేయకపోవడమే బెటర్ అని భావిస్తున్నారు.

ఇక ఇదిలాఉంటే సూర్య ఆల్రెడీ టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ చందు మొండేటితో ఒక సినిమా ఓకే అన్నాడని టాక్. కార్తికేయ 2 తో పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ హిట్ అందుకున్న చందు మొండేటి ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అంటూ మరో భారీ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత సూర్యతో సినిమా ఉంటుందని టాక్. సూర్య కూడా చందు చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలుస్తుంది.సూర్య కంగువ సినిమా ప్రచార చిత్రాలు సినిమాపై భారీ క్రేజ్ తీసుకొచ్చాయి. కొన్నాళ్లుగా కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తూ వస్తున్న సూర్య కొద్దిపాటి గ్యాప్ తర్వాత చేస్తున్న కమర్షియల్ సినిమా కంగువ. ఈ సినిమాతో బాక్సాఫీస్ దగ్గర తన స్టామినా చూపించాలని ఫిక్స్ అయ్యారు సూర్య.

కంగువ తర్వాత సూర్య తమిళంలో మరో సినిమా చేస్తాడట. ఆ తర్వాత చందు సినిమా ఉంటుందని ఫిల్మ్ నగర్ టాక్. సూర్య స్ట్రైట్ తెలుగు సినిమా చేస్తే చూడాలని సూర్య ఫ్యాన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. చందుతో చేస్తాడా లేదా మరో దర్శకుడితో కమిట్ అవుతాడా అన్నది తెలియదు కానీ సూర్య తెలుగు స్ట్రైట్ సినిమా చేస్తే చూడాలని ఇక్కడి ఆడియన్స్ ఆసక్తిగా ఉన్నారు. మరి ఈ విషయంలో సూర్య కాస్త సీరియస్ గా థింక్ చేస్తే బెటర్ అని చెప్పొచ్చు.



## షామా సికిందర్ స్టైలిష్ లుక్

# సినిమా వాళ్లతో అది చేయనంటున్న జాన్వీ..!



బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీని కూడా టార్గెట్ చేసింది. తల్లి శ్రీదేవి లానే సౌత్ లో కూడా స్టార్ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తున్న అమ్మడు దేవర సినిమాతో యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ కి జతగా ఛాన్స్ అందుకుంది. తెలుగులో ఎంట్రీ ఇవ్వడమే భారీ సినిమాతో వస్తున్న జాన్వీ కపూర్ తెలుగుతో పాటుగా అటు తమిళ్ పరిశ్రమలో కూడా పాగా వేయాలని చూస్తుంది. తను చేసే సినిమాలతోనే కాదు బయట ఈవెంట్స్ లో కూడా జాన్వీ కపూర్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు తన సోదరి ఖుషి కపూర్ తో కలిసి కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్నది. ఈ షోలో తను డేటింగ్ విషయాల మీద షాకింగ్ కామెంట్స్ చేసింది జాన్వీ కపూర్. తను డేటింగ్ చేసినా సరే సినిమా వాళ్లతో అసలు చేయనని అంటుంది అమ్మడు. సినిమా వాళ్లు ఎప్పుడు బిజీగా ఉంటారని ఆరు ఎవరికీ ఎక్కువ టైం కేటాయించరని.. అందుకే వారితో డేటింగ్ చేయడం తనకు ఇష్టం లేదని అంటుంది జాన్వి కపూర్.మీరు ఎవరితో డేటింగ్ చేస్తారని కరణ్ జోహార్ అడిగితే.. సినిమా వాళ్లతో మాత్రం అస్సలు డేటింగ్ చేయనని చెప్పేసింది జాన్వీ. తనే ప్రపంచం అనుకున్న వారితో నేను డేటింగ్ చేయాలని అనుకుంటున్నా ప్రతి క్షణాన్ని నాతో ఎంజాయ్ చేయాలి.

సినిమా వాళ్లు ఎప్పుడూ బిజీగా ఉంటారు.. ఒత్తిడితో ఉంటారు. ఎక్కువగా టైం కేటాయించడానికి కుదరదు. అదీగాక ఒకే వృత్తిలో ఉంటే డేటింగ్ చేయడం కష్టం. అందుకే సినిమా వాళ్లతో డేటింగ్ చేయాలని లేదని చెప్పింది జాన్వి కపూర్. జాన్వీ కపూర్ బిజినెస్ మెన్ శిఖర్ వహారియాతో ప్రేమలో ఉందని చెప్పుకుంటున్నారు. బాలీవుడ్ ఈవెంట్స్ లో కూడా జాన్వీ కపూర్ అతనితో కనిపించింది. ప్రస్తుతం దేవర సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుంది. ఈ సినిమాతో అమ్మడు తెలుగులో కూడా క్రేజ్ పెంచుకోవాలని చూస్తుంది. దేవర సినిమా రెండు భాగాలుగా వస్తుంది. కొరటాల శివ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నారు.